నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
మంగళవారం 21
మే 2024
పేజీలు 8
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు

# వేమిరెడ్డి V/S నల్లపరెడ్డి

- విజయం ఎవ్వరిది....?

-మెజారిటీ పై పందెలు

- కొత్త వారికే కోవూరు పట్టం

**నెల్లూరు ప్రతినిధి, మూరంరెడ్డి సుబ్బారెడ్డి (మేజర్ న్యూస్ ) సార్వత్రిక ఎన్నికల్లో జిల్లా లోని కోవూరు నియోజకవర్గం లో ఎన్నో సిత్రాలు చోటు చేసుకున్నాయి. జిల్లా మొత్తం మీద కోవూరు నియోజకవర్గం లో మహిళా అభ్యర్థి ఇక్కడ పోటీలో ఉండటం విశేషం.దీంతో మహిళలు ఎవరికీ ఓటు వేశారనే అనుమానం ఇక్కడ ఎక్కువైంది**



వేమిరెడ్డి. ప్రశాంతిరెడ్డి,
తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని



నల్లపురెడ్డి. ప్రసన్న కుమార్ రెడ్డి,
వైస్సార్సీపీ అభ్యర్థి

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా లో కోవూరు నియోజకవర్గం ఎన్నిక జిల్లా లోనే ప్రత్యేకతను సంతరించుకుంది. ఇక్కడ తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని గా వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, వైస్సార్సీపీ అభ్యర్థి గా నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి లు పోటీలో ఉన్నారు. జిల్లా లో వైస్సార్సీపీ పార్టీ మహిళలకు సీటు కేటాయించక పోయిన తెలుగుదేశం పార్టీ కోవూరు నియోజకవర్గం లో వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కి సీటు కేటాయించి మహిళలకు ప్రాధాన్యత ఇచ్చింది.

**విజయం ఎవ్వరిది....?**

కోవూరు నియోజకవర్గం లో విజయం ఎవ్వరిదనే దాని పై ఉత్కం టత నెలకొంది. వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి లు జిల్లా కే తలమానికమైన జొన్నవాడ దేవస్థానం లో అభివృద్ధి పనులు, పూజలతో కామాక్షితాయి భక్తులకు వేమిరెడ్డి దంపతులు దగ్గరైఉన్నారు. వైస్సార్సీపీ ని వదిలి తెలుగుదేశం పార్టీ లో చేరి కోవూరు నియోజకవర్గం సీటు ను తెచ్చుకొన్నారు. అప్పటి వరకు వేమిరెడ్డి దంపతులను ఆది దంపతులు అని కీర్తించిన కోవూరు శాసన సభ్యులు నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి వారి పై వ్యక్తిగత విమర్శలకు పాల్పడ్డారు. ప్రసన్న కుమార్ రెడ్డి ని వీడి బుచ్చిరెడ్డిపాలెం కు చెందిన ఎర్రంరెడ్డి గోవర్ధన్ రెడ్డి, సూరా శ్రీనివాసులు రెడ్డి, పుట్టా సుబ్రహ్మణ్యం నాయుడు, ఏటూరు శివరామ కృష్ణారెడ్డి లతో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు వైస్సార్సీపీ ని వీడి తెలుగుదేశం పార్టీ బాట పట్టారు. నియోజకవర్గం లో అత్యంత ఎక్కువ ఓట్లు ఉన్న బుచ్చిరెడ్డిపాళెం మండలం లో వీరు చేరిక తో తెలుగుదేశం పార్టీ కి బలం చేకూరింది. నియోజకవర్గం లో బుచ్చిరెడ్డి పాలెం, కొడవలూరు, విడవలూరు మండలాలు నుంచి వందల సంఖ్యలో ప్రజా ప్రతినిధులు, నేతలు, కార్యకర్తలు, వైస్సార్సీపీ నుంచి తెలుగుదేశం పార్టీ లో చేరారు. ఇందుకూరు మండలం నుంచి కళ్యాణ్ రెడ్డి తో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, సైతం వైస్సార్సీపీ ని వదిలి తెలుగుదేశం పార్టీ లో చేరారు. రాష్ట్ర వ్యాప్తంగా వాలంటీర్లు తమ బలం అని చెబుకున్న వైస్సార్సీపీ పార్టీ కోవూరు నియోజకవర్గం లో వాలంటీర్లు తమ పదవులకు రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీ లో చేరుతుంటే చేష్టలు ఉడిగి చూస్తూ ఉండి పోయింది. అందరి మద్దతు తో తన విజయం ఖాయమని వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి సంతోషం గా ఉన్నారు. ఎందరు పార్టీ విడిచి వెళ్లినా సంక్షేమ పథకాలు తనను విజయం వైపు నడిపిస్తాయని ప్రసన్న కుమార్ రెడ్డి ధీమా గా ఉన్నారు.

**కొత్తవారికే కోవూరు పట్టం.........**

కోవూరు నియోజకవర్గం లో జరిగిన ఎన్నికల్లో కొత్త గా పోటీ చేసిన వారికే విజయం వరించింది. స్వర్గీయ నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి మరణానంతరం జరిగిన ఉప ఎన్నికల్లో కోవూరు నియోజకవర్గం కు కొత్త గా వచ్చిన నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి, పెళ్లకూరు రామచంద్రారెడ్డి పై విజయం సాధించారు. తదనంతరం నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి పై కొత్త గా పోటీ చేసిన పొలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి విజయం సాధించారు. దీంతో కోవూరు నియోజకవర్గం లో కొత్తగా పోటీ చేసే వారికే పట్టం కట్టుతుందనే నానుడి ఉంది.

**మెజారిటీ పై పందెలు.........**

కోవూరు నియోజకవర్గం లో పందెలు సైతం మెజారిటీ మీదే ఉండటం విశేషం. ప్రశాంతిరెడ్డి గెలుపు పై పందెలు రాకపోవడం తో ఆమె వర్గం నేతలు మెజారిటీ పై ఆత్మ విశ్వాసం తో పందెలకు దిగుతున్నారు. దీని పై కూడా పందెం రాయుళ్ళు ముందుకు రాకపోవడం విశేషం.

## తాగునీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలి

- మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీల్లో తాగునీటి సమస్యలు వెంటనే పరిష్కరించాలి
- నీటి పరీక్షలు నిర్వహించి నాణ్యమైన నీటిని అందించాలి
- ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ హరి నారాయణన్



**నెల్లూరు కలెక్టరేట్ (మేజర్ న్యూస్)** వేసవి తీవ్రత దృష్ట్యా జిల్లాలో తాగునీటికి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక కార్యాచరణతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ హరి నారాయణన్ ఇంజనీరింగ్ అధికారులను

మిగతా 2లో

## కౌంటింగ్ నిర్వహణకు ప్రణాళికా బద్ధంగా చర్యలు.

-రిటర్నింగ్ అధికారి వికాస్ మర్మత్, ఐ.ఏ.యస్.



**నెల్లూరు కార్పొరేషన్ (మేజర్ న్యూస్ )**సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ నిర్వహణ ప్రక్రియను ప్రణాళికాబద్ధంగా నిర్వహించేలా పర్యవేక్షించనున్నామని 117 - సిటీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి వికాస్ మర్మత్, ఐ.ఏ.యస్., తెలిపారు. జిల్లా కలెక్టర్ / జిల్లా ఎన్నికల అధికారి గారి ఆదేశాల మేరకు రూపొందించిన జిల్లా కమిటీ సమావేశాన్ని కార్పొరేషన్ కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో సమీక్షా సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్, కందుకూరు సబ్ కలెక్టర్ విద్యాధరిలతో కలిసి జిల్లా కౌంటింగ్ కమిటీ అధ్యక్షులుగా ఆర్.ఓ పాల్గొన్నారు.జూన్ నెల 4వ తేదీన జరిగే కౌంటింగ్ ప్రక్రియను ఎన్నికల

మిగతా 2లో

## మే 22న విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ 8వ, 9వ స్నాతకోత్సవం

- 20 మందికి 29 బంగారు పతకాల బహూకరణ
- 21 మందికి పరిశోధనా డాక్టరేట్లు
- ప్రముఖ వైద్యులు డాక్టర్ ఈ.సీ.వినయ కుమార్ కి గౌరవ డాక్టరేట్
- - హాజరు కానున్న రాష్ట్ర గవర్నర్ యస్.అబ్దుల్ నజీర్ ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ జి.సతీష్ రెడ్డి
- వివరాలు వెల్లడించిన వైస్-ఛాన్సలర్ ఆచార్య జి.ఎం.సుందరవల్లి



**నెల్లూరు (మేజర్ న్యూస్)**విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం ఎనిమిది, తొమ్మిదవ స్నాతకోత్సవాల్ని నిర్వహించుకునేందుకు సన్నద్ధమవుతోందని యూనివర్శిటీ వైస్-ఛాన్సలర్ ఆచార్య జి.ఎం.

మిగతా 2లో

# నెల్లూరు నియోజకవర్గం

## రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి




**నెల్లూరు సిటీ (మేజర్ న్యూస్):** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా శాఖ బ్లడ్ సెంటర్ నందు దాసరి రాజేంద్రప్రసాద్, ప్రముఖ కేంద్ర ప్రభుత్వ న్యాయవాది మేనేజింగ్ కమిటీ సభ్యులు, 2024 వ సంవత్సరంలో 20.05.2024 న రక్త దానము చేశారు. ఇప్పటివరకు 49 సార్లు స్వచ్ఛందంగా రక్తదానము చేసి ఉన్నారు. దాసరి రాజేంద్రప్రసాద్ తన సందేశంలో రక్తము యొక్క ఆవశ్యకత రక్తదానము చేయడం వలన కలుగు ప్రయోజనాలను వివరిస్తూ ప్రతి ఒక్కరు సంవత్సరంలో నాలుగు సార్లు రక్తము దానము చేయవచ్చు అని, ఒక్కరు చేసే రక్తదానం వలన ముగ్గురి ప్రాణాలు కాపాడవచ్చునని, కృత్రిమంగా రక్తం తయారు చేయలేమని, అత్యవసర పరిస్థితులలో ప్రాణాలు కాపాడుట కొరకు ప్రతి ఒక్కరు రక్తదానం చేస్తూ వారి కుటుంబ సభ్యులను బంధువులను , స్నేహితులను రక్తదానం చేయవలసిందిగా ప్రోత్సహించవలనని కోరి ఉన్నారు. ప్రతి ఒక్కరు తమ కుటుంబ సభ్యులను, స్నేహితులను, ప్రోత్సహిస్తూ సమాజానికి రక్తదాతలు చేస్తున్న సేవా స్ఫూర్తిని వివరించి వారిని రక్తదానం , ఇతర సామాజిక సేవా కార్యక్రమాలలో పాల్గొనేలా తీర్చిదిద్దాలని అభ్యర్థించారు. ముఖ్యంగా ప్రతి ఒక్కరు రెడ్ క్రాస్ బ్లడ్ సెంటర్ నందు వారి పేర్లను నమోదు చేసుకొని అత్యవసర పరిస్థితులలో రక్తదానం చేయుటకు సంసిద్ధముగా ఉండవలసిందిగా అభ్యర్థించారు. ఇటువంటి కార్యక్రమములో పాల్గొని సమాజసేవ చేస్తూ ఇతరులకు స్ఫూర్తినివ్వవలసిందిగా అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ మేనేజింగ్ కమిటీ సభ్యులు , ప్రముఖ న్యాయవాది మలిరెడ్డి కోటారెడ్డి, కార్యదర్శి పి. మస్తానయ్య, స్పాస్టిక్ సెంటర్ కొ కన్వీనర్ యన్ బలరామయ్య నాయుడు రెడ్ క్రాస్ బ్లడ్ సెంటర్ , స్పాస్టిక్ సెంటర్ సిబ్బంది ఈ కార్యక్రమములో పాల్గొని 49 సార్లు రక్త దానం చేసిన ప్రముఖ కేంద్ర ప్రభుత్వ న్యాయ వాది , రెడ్ క్రాస్ నెల్లూరు మేనేజింగ్ కమిటీ మెంబర్ అయిన దాసరి రాజేంద్ర ప్రసాద్ చేస్తున్న సేవలను కొనియాడి ఈ సేవలను నిరంతరం కొనసాగించాలని కోరుతూ అభినందించారు.

## ఆత్మకూరు ఉప విద్యా శాఖధికారిగా గోపాల్



**ఆత్మకూరు, మేజర్ న్యూస్ :** ఆత్మకూరు డివిజన్ ఉప విద్యాశాఖాధికారి గా కె. గోపాల్ ను ప్రభుత్వం నియమించింది. ఆత్మకూరు డివిజకు ప్రప్రథమంగా డిప్యూటీ విద్యాశాఖాధికారిని నియమించారు.నంద్యాల జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో సహాయ సంచాలకులుగా గా విధులు నిర్వహిస్తున్న కె. గోపాల్ ఆత్మకూరు డివిజను ఉప విద్యాశాఖాధికారిగా బదిలీ అయ్యారు. ఆయన సోమవారం ఆత్మకూరు మండల విద్యాశాఖ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు . ఈ కార్యక్రమములో కావలి ఉప ఉప విద్యాశాఖాధికారి రఘురామయ్య, ఆత్మకూరు , సంగం, మర్రిపాడు, అనుమసముద్రంపేట మండల విద్యాశాఖాధికారులు, ఆత్మకూరు డివిజను ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తాగునీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలి

ఆదేశించారు. సోమవారం కలెక్టర్ వారి క్యాంపు కార్యాలయంలో వేసవిలో పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటికి ఇబ్బందులు లేకుండా చేపట్టాల్సిన చర్యలపై వివిధ విభాగాల ఇంజనీరింగ్ అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలలో వేసవికాలం దృష్ట్యా తాగునీటికి ఇబ్బందులు లేకుండా అప్రమత్తంగా ఉంటూ అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలన్నారు. నెల్లూరు, కందుకూరు, కావలి, ఆత్మకూరు మున్సిపాలిటీల్లో తాగునీటికి ఇబ్బందులు లేకుండా సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులలో ఎప్పటికప్పుడు నీటి నిల్వలను పరిశీలిస్తూ, ప్రజలకు ఇబ్బందులు లేకుండా నీటిని నిల్వ చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్లు, ఇంజనీర్లకు సూచించారు. నీటి నాణ్యతను కూడా పరీక్షించి, పరిశుభ్రమైన నీటిని సరఫరా చేయాలన్నారు. తాగునీటి సమస్యలపై వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, ఫిర్యాదును పరిష్కరించిన వెంటనే సమస్య తెలిపిన వారికి ఫోన్ చేసి సమస్య పరిష్కారం పై వారి అభిప్రాయం తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. అలాగే సమస్య పరిష్కారం అయిన వెంటనే గ్రామపంచాయతీ కార్యదర్శి, సర్పంచ్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఫిర్యాదుదారుతో ఒక ఫోటో తీసుకొని, ఉమ్మడి నివేదికను అందించాలని ఆదేశించారు. అవసరమైన చోట ట్యాంకర్లతో తాగునీటిని సరఫరా చేయాలన్నారు. ఈ ట్యాంకర్లను కూడా శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. గ్రామాల్లో పనిచేయని బోర్లను గుర్తించి మరమ్మతులు చేయించాలని ఆదేశించారు. సోమశిల, కండలేరు జలాశయాల్లో ఉన్న నీటి నిల్వల్లో జిల్లా ప్రజలకు తాగునీటి అవసరాలకు సరిపడ నీటి నిల్వలు ఉంచుకోవాలని, అందుకనుగుణంగా ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకోవాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. వేసవి తీవ్రత దృష్ట్యా పబ్లిక్ హెల్త్, ఆర్డబ్ల్యూఎస్, ఇరిగేషన్, పంచాయతీ శాఖల ఇంజనీరింగ్ అధికారులు సమన్వయంతో పనిచేసి తాగునీటికి ఇబ్బందులు లేకుండా అన్ని ముందస్తు చర్యలు సకాలంలో చేపట్టాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో నెల్లూరు మున్సిపల్ కమిషనర్ వికాస్ మరమ్మత్, జడ్పీ సీఈవో కన్నమ నాయుడు, జిల్లా పంచాయతీ అధికారి సుస్మిత, డ్వామా పిడి వెంకట్రావు, ఇరిగేషన్, తెలుగుగంగ ప్రాజెక్టు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈలు కృష్ణమోహన్, రమణారెడ్డి, ఎస్.కె మర్దన్ అలీ, పబ్లిక్ హెల్త్ ఈఈ సంజయ్, పలువురు ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## కౌంటింగ్ నిర్వహణకు ప్రణాళికా బద్ధంగా చర్యలు.

సిబ్బంది అందరూ అన్ని విభాగాలను సమన్వయం చేసుకుంటూ పూర్తి చేయాలని సూచించారు. కౌంటింగ్ హాళ్లలో చైర్లు, టేబుళ్ల ఏర్పాటు, ఇంటర్నెట్, కేబుల్స్, లాప్ టాప్స్, ప్రింటర్లు, స్కానర్లు, సిసి కెమెరాలు వంటి సాంకేతిక పరికరాలు, విద్యుత్ సౌకర్యం, ఫ్యాన్లు, లైట్లు, తదితర మౌలిక సౌకర్యాలను కల్పించాలని సూచించారు. ప్రాంగణంలో తాగునీటి వసతి, పారిశుధ్య నిర్వహణ, బారికేడ్ల ఏర్పాటు, పార్కింగ్ సదుపాయం తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆర్.ఓ ఆదేశించారు. సిబ్బంది అందరికీ అవసరమైన స్నాక్స్, భోజన వసతి కల్పించాలని తెలిపారు. కౌంటింగ్ హాళ్లలో నిబంధనల సూచికలు, కౌంటింగ్ వివరాలు ప్రదర్శించేందుకు భారీ స్క్రీన్లను ఏర్పాటు చేయాలని సూచించారు. కౌంటింగ్ ప్రక్రియ మొత్తాన్ని వీడియో రికార్డింగ్ చేయాలని, కేంద్రంలోకి మొబైల్ ఫోన్ల కోసం డిపాజిట్ కౌంటర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఎన్నికల సిబ్బంది అందరూ సమిష్టిగా కృషి చేసి కౌంటింగ్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేద్దామని ఆర్.ఓ ఆకాంక్షించారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ శ్రీనివాసరావు, అదనపు కమిషనర్ శర్మద, శ్రీనివాసులు, సిటీ, రూరల్ తహశీల్దార్లు, సిటీ ప్లానర్, ఇంజనీరింగ్ ఎస్.ఈ, టి.పి.ఆర్.ఓ ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

## స్ట్రాంగ్ రూములను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ




**నెల్లూరు (మేజర్ న్యూస్ )** ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూములను కలెక్టర్ ఎం హరి నారాయణన్, ఎస్పీ ఆరిఫ్ హాఫీజ్ పరిశీలించారు. భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు కౌంటింగ్ పూర్తయ్యేవరకు ప్రతిరోజు ఈవీఎం స్ట్రాంగ్ రూములను తనిఖీ చేయాల్సి ఉంది. ఈ మేరకు రోజువారీ తనిఖీల్లో భాగంగా సోమవారం కూడా కనుపర్తిపాడు లోని ప్రియదర్శిని కళాశాలలో ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూములను కలెక్టర్, ఎస్పీ పరిశీలించారు. అలాగే స్ట్రాంగ్ రూములను సిసి టీవీల ద్వారా మానిటరింగ్ చేస్తున్న కంట్రోల్ రూమ్ ను కూడా పరిశీలించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు కూడా స్ట్రాంగ్ రూములను పరిశీలించేందుకు కళాశాల ప్రాంగణంలో సీసీటీవీ లను కూడా ఏర్పాటు చేశారు.

# నెల్లూరు రూరల్ నియోజకవర్గం

## మే 22న విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ 8వ, 9వ స్నాతకోత్సవం

సుందరవల్లి తెలిపారు. ఈ నెల 22వ తేదీన కాకుటూరులోని వర్సిటీ కళాశాల ప్రాంగణంలో స్నాతకోత్సవం జరగనుందని, యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య పి.రామచంద్రారెడ్డి తో కలిసి వర్సిటీలో సోమవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. గతేడాది వర్సిటీలో సిబ్బంది మొత్తం వర్సిటీకి న్యాక్ గ్రేడ్ సాధించడంలో నిమగ్నమైనందున స్నాతకోత్సవం నిర్వహించలేదని, న్యాక్ లో "ఎ" గ్రేడ్ రావడం శుభపరిణామమని, ఇప్పుడు ప్రతిష్టాత్మకంగా రెండు స్నాతకోత్సవాలు కలిపి జరుపుతున్నామని అన్నారు. రాష్ట్ర గవర్నర్ యస్.అబ్దుల్ నజీర్ అధ్యక్షతన స్నాతకోత్సవం జరుగుతుందని, ఏరోనాటికల్ సొసైటీ ఆఫ్ ఇండియా ప్రెసిడెంట్, ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ జి.సతీష్ రెడ్డి గారు స్నాతకోపన్యాసం చేస్తారని తెలిపారు.
హైదరాబాద్ అపోలో హాస్పిటల్ లో వైద్యసేవలు అందించే ప్రముఖ ఈ.ఎన్.టీ వైద్యులు డాక్టర్ ఈ.సి.వినయ కుమార్ గారికి గౌరవ డాక్టరేట్ అందిస్తున్నామని అన్నారు. స్నాతకోత్సవ వేదిక వద్ద ప్రత్యక్షంగా 275 మంది డిగ్రీలు అందుకోనున్నారని, పరోక్షంగా పోస్టు ద్వారా 3361 మంది డిగ్రీలు అందుకోనున్నారని, మొత్తంగా 8వ, 9వ స్నాతకోత్సవానికి సంబంధించి 3636 మంది విద్యార్థులు తమ ఒరిజినల్ డిగ్రీ పట్టాలను అందుకోనున్నారని తెలిపారు.

లిమొత్తం 275 మందికి నేరుగా డిగ్రీల ప్రధానం...
పి.హెచ్.డి 19
పీజీ డిగ్రీ 236
గోల్డ్ మెడల్ 20
మొత్తం 275

లిపరోక్షంగా (పోస్టు) ద్వారా డిగ్రీలు పొందనున్న 3361 మంది విద్యార్థులు...
పి.హెచ్.డి 02
యూజీ డిగ్రీ 3163
పీజీ డిగ్రీ 196
మొత్తం 3361

ఈ కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య పి.రామచంద్రారెడ్డి, నెల్లూరు వర్సిటీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సీహెచ్.విజయ, కావలి వర్సిటీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య టీ.వీరారెడ్డి, పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ ఆర్.మధుమతి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ బాలాజీ స్వీట్స్ షాప్ ను సందర్శించిన విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి



**నెల్లూరు సిటీ (మేజర్ న్యూస్ )** నెల్లూరు నగరంలోని చిల్డ్రన్ పార్క్ సమీపంలో నూతనంగా ప్రారంభించిన శ్రీ బాలాజీ స్వీట్ షాప్ ను నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి సోమవారం సాయంత్రం సందర్శించారు. నాణ్యవంతమైన మంచి స్వీట్స్ ను నెల్లూరు ప్రజలకు అందించిన శ్రీ బాలాజీ స్వీట్స్ యాజమాన్యం వారిని విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జాన నాగరాజు గౌడ్, ఒరిస్సా శ్రీనివాసులు రెడ్డి, మూలే విజయ్ భాస్కర్ రెడ్డి, జిల్లా యూత్ అధ్యక్షులు మంగళ పూడి శ్రీకాంత్ రెడ్డి, శ్రీ బాలాజీ స్వీట్స్ అధినేతలు స్పందన ప్రసాద్, గౌతమ్, నాయకులు రొంపిచర్ల సుబ్బారెడ్డి, షేక్ మౌలా తదితరులు పాల్గొన్నారు.

సూర్య
మంగళవారం 21 మే 2024

# కోవూరు నియోజకవర్గం

# తాటి కల్లు @ పెనుబల్లి

## ఆత్మకూరు డివిజన్ పరిధిలో 30 పోలీస్ యాక్ట్ అమలు -డిఎస్పి కోటారెడ్డి

**ఆత్మకూరు, మేజర్ న్యూస్ :** రాష్ట్ర మరియు జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాలతో ఆత్మకూరు డివిజన్ పరిధిలో 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉందని డిఎస్పి ఎన్ కోటారెడ్డి తెలిపారు. ఈ యాక్ట్ ప్రకారం ప్రజలు ఎవరు బహిరంగంగా గుంపులుగా గుమి కూడరాదని, సభలు, సమావేశాలు, ర్యాలీలు, ధర్నాలు నిర్వహించరాదని, ప్రజల శాంతి భద్రతలకు విఘాతం కలిగేలా అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించరాదని ఆయన పేర్కొన్నారు. అటువంటి చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఆత్మకూరు డీఎస్పీ ఎన్ కోటారెడ్డి హెచ్చరించారు.

## శ్రీ గురప్ప స్వామికి ప్రత్యేక పూజలు



**వింజమూరు మేజర్ న్యూస్**వింజమూరు నడుమూరు నందు వేం చేసియున్న శ్రీ గురప్ప స్వామి అంకాలమ్మ నాగవరపమ్మ అమ్మవార్లకు సోమవారం పురస్కరించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు ఉదయాన్నే స్వామివారికి అమ్మవార్లకు క్షీరాభిషేకములు జరిపించి ప్రత్యేకంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు స్వామివారిని అమ్మవార్లను సుగంధ పరిమళ పుష్పమాలతో అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కలిగించారు భక్తులు ఉదయాన్నే ఆలయాన్ని చేరుకుని స్వామివారిని దర్శించుకుని కయా కర్పూరం చెల్లించి తీర్థ ప్రసాదములు స్వీకరించి పునీతులయ్యారు ఈ కార్యక్రమాలను దారి బత్తిన గురవారెడ్డి పర్యవేక్షించారు ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు

## చిత్రలేఖనంతో చరవాణిలకు చెక్



**బుచ్చిరెడ్డిపాలెం మేజర్ న్యూస్:-** పిల్లలలో చిన్ననాటి నుండి చిత్రలేఖనం ప్రోత్సహించటం ద్వారా చరవాణిల చెరనుంచి విముక్తి కలిగించవచ్చని జిల్లా రిసోర్స్ గ్రూపు సభ్యులు గండికోట సుధీర్ కుమార్ అన్నారు. బుచ్చిరెడ్డిపాలెం శాఖా గ్రంథాలయంలో సోమవారం వేసవి శిక్షణ శిబిరంలో విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొమ్మలు గీయడం, భాగాలు గుర్తించడం ద్వారా సృజనాత్మకత,ఊహాశక్తి,జ్ఞాపకశక్తి మెరుగుపడుతుందన్నారు. వేసవి శిక్షణ శిబిరంలో ప్రతిరోజు విభిన్న కార్యక్రమాలు పిల్లల కోసం నిర్వహిస్తున్నామని, తల్లిదండ్రులు గ్రంథాలయానికి పిల్లలను పంపాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారిణి కే. మంజులత, గ్రంథపాలకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.





**బుచ్చిరెడ్డిపాలెం (మేజర్ న్యూస్ )** తాటి చెట్టు చేసే మేలు తల్లీ కూడా చేయదు అనే నానుడి ఉంది. తాటి చెట్లు మొత్తం ప్రజా జీవనం కు ఉపయోగపడుతున్నాయి. తాటి ఆకులు పూరిల్లు కట్టుకునేందుకు ఉపయోగపడుతాయి. తాటి చెట్టును కోసి దబ్బలు చేసి పేద వారు ఇంటి నిర్మాణం లో ఉపయోగిస్తారు. తాటి చెట్టు తాటికాయలు, తాటి ముంజులు, తాటి పండ్లను, త్యాగలను ఇస్తాయి. ఇలాగే తాటి చెట్టు కల్లు కూడా ఇస్తుంది. బుచ్చి రెడ్డి పాలెం మండలం లోని పెనుబల్లి గ్రామం లో తాటి చెట్ల నుంచి తీసే కల్లు కు జిల్లా వ్యాప్తంగా మంచి పేరు ఉంది. ఇక్కడ కల్లు వ్యాపారులు నిజాయితీ తో చెట్ల నుంచి తీసిన కల్లును చెట్ల వద్దే వ్యాపారం చేస్తారు. దీంతో జిల్లా నలుమూలల నుంచి వచ్చి కల్లు ప్రియులు ఇక్కడ వాహనాలు ద్వారా వచ్చి కల్లు తృప్తి గా సేకరించి వెళ్ళుతుంటారు. ఉదయం ఆరు గంటలకే పెనుబల్లి తాటి చెట్ల వద్ద పలు వాహనాలలో కల్లు ప్రియులు కల్లు కోసం వేచి చూస్తుంటారు. స్వచ్ఛమైన కల్లు త్రాగితే ఆరోగ్యం కు మంచిదని, ఉదర సంభంద వ్యాధులు తొలిగిపోవడం తో పాటు అజీర్తి పోతున్నదన్న నమ్మకం తో కల్లు అలవాటు లేని వారు సైతం అడపా దడపా ఇక్కడకు వచ్చి కల్లు సేవిస్తారు.

ధర తక్కువ...... ప్రస్తుతం సరఫరా అవుతున్న మద్యం సరిగా లేకపోవడం తో మద్యపాన ప్రియులు సైతం కల్లు చెట్ల వైపు పరుగులు తీస్తున్నారు. ఛీప్ మద్యం సైతం క్వార్టర్ నూట యాభై రూపాయలు ఉండడం తో పాటు పలు అనారోగ్యాలకు కారణమవుతుండడం తో కల్లు గిరాకీ ని పెంచింది. ఒక జెగ్గు కల్లు ఇరవై రూపాయలకు వస్తుండడం తో మద్యపాన ప్రియులు మూడు, నాలుగు జెగ్గులు త్రాగి తమ కోరిక ను తీర్చుకుంటున్నారు.

# రాష్ట్రస్థాయి చెడుగుడు పోటీలు ప్రారంభం.

**విడవలూరు మేజర్ న్యూస్** మండలంలోని ముదివర్తి గ్రామంలో రాష్ట్రస్థాయి చెరువులు పోటీలను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డీసీఎంఎస్ వీరి చలపతిరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ఉన్న క్రీడాకారులలో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలుగు తీసేందుకు ఈ పోటీలు దోహదపడతాయని అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మెమోరియల్ రాష్ట్రస్థాయి చెడుగుడు పోటీలకు ఆయన ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చలపతిరావు మాట్లాడుతూ ప్రతి యువత క్రీడల పట్ల ఉత్సాహంగా ఉండి ముందుకు సాగాలన్నారు ఇలాంటి వారి కోసం తమ ప్రోత్సాహం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు రానున్న రోజుల్లో ఆరోగ్యంలో ఒక భాగమైన క్రీడలు తప్పనిసరి అన్నారు ఈ కార్యక్రమంలో విజేతలకు బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి ప్రధాన దాతగా వీరి చలపతి రావు 30 వేల 116 రూపాయలు నగదు అందజేశారు. ఈ కార్యక్రమం లో 6 మంది చెడుగు డు టీమ్ విజేతలు గా నిలిచారు.

ఈ కార్యక్రమం లో క్రీడాల నిర్వాహికులు స్థానిక పేదలు యువత తదితరులు పాల్గొన్నారు.



## 28న బహిరంగ వేలం పాటలు.

**విడవలూరు మేజర్ న్యూస్.** మండలంలోని రామతీర్థంలో వెలసిన శ్రీ రామలింగేశ్వర స్వామి సమేత శ్రీ కామాక్షి తాయి అమ్మవారి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా వివిధ దుకాణాలకు మరియు విద్యుత్ దీపలంకరణ రంగులు వేయుటకు ఈనెల 28వ తేదీన బహిరంగ వేలంపాటలు నిర్వహించనున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి రామకృష్ణ తెలిపారు ఈ వేలంపాటలో పాల్గొనదలచిన వారు ముందుగా ఆలయం నిర్ణయించిన ధరవత్తులను చెల్లించి వేలంపాటలో పాల్గొనవలసిందిగా కోరారు ఈనెల 28వ తేదీ మధ్యాహ్నం మూడు గంటల నుంచి ఈ వేలం పాటలను ఆలయావరణంలో నిర్వహించినట్లు తెలిపారు.

## పౌష్టికాహారం పంపిణీ- లాయర్ వేణుగోపాల్



**నెల్లూరు క్రైం మేజర్ న్యూస్.** నెల్లూరు ఏసీ సుబ్బారెడ్డి స్టేడియం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రముఖ సీనియర్ న్యాయవాది , ఏసీ సుబ్బారెడ్డి స్టేడియం వాకర్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ గుడుగుంట వేణుగోపాల్ గారి.. తల్లిగారు స్వర్గీయ శ్రీమతి గుడుగుంట లక్ష్మమ్మ గారి -25 వ వర్ధంతి సందర్భంగా ఈరోజు నెల్లూరు ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో సుమారు 800 మంది క్రీడకారులకు %ఆ% వాకర్స్ కు, గుడ్డు, అరటిపండు, బిస్కెట్స్, పౌష్టికఆహారం పంపిన చేసారు ఈ కార్యక్రమం లో రాష్ట్రము లోనే ప్రఖ్యాతి గాంచిన కార్డియాలజిస్ట్ డాక్టర్ :%ూ% శ్రీనివాసరాజు కిమ్స్ హాస్పిటల్ వారు. ముఖ్య అధితిగా విచ్చేశారు ఈ కార్యక్రమం లో %ూజూ% వాకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అనంత రామారావు , అసోసియేషన్ సెక్రటరీ ,సురేంద్ర బాబు , ట్రెజరర్ అరిగల సాయిరాం, కిలారి తిరుపతి నాయుడు, ఇంకా ఇతర అసోసియేషన్ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు . గత 25 సంవత్సరాలు నుంచి ఈ కార్యక్రమం ప్రతి సంవత్సరం మే నెల 19 తేది వారి తల్లి గారి వర్ధంతి సందర్భంగా నెల్లూరు ఏసీ సుబ్బారెడ్డి స్టేడియం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వారు జరుపుతున్నారు.

# భూసారపరీక్షల పై అవగాహనా సదస్సు

**ఆత్మకూరు, మేజర్ న్యూస్ :** ఆత్మకూరు మండలం వాసిలి, మున్సిపల్ పరిధిలోని వెంకట్రావుపల్లి ఆర్ బి కె ల పరిధిలో సోమవారం వ్యవసాయాధికారులు భూసారపరీక్షల గురించి అవగాహనా సదస్సు నిర్వహించారు. స్థానిక వ్యవసాయ సహాయ సంచాలకులు వి. దేవసేనమ్మ మాట్లాడుతూ నేల ఆరోగ్యం, భూసార పరిరక్షణ గురించి రైతులకు అవగాహన కల్పించారు. రసాయనిక ఎరువులు వాడకం తగ్గించి సేంద్రియ, జీవన ఎరువుల వాడకం పెంపొందించాలని రైతులకు సూచించారు. విచక్షణా రహితంగా రసాయనిక ఎరువులు వాడకుండా పేడ ఎరువు, కోళ్లు, వానపాముల ఎరువులతో పాటు జీవన ఎరువులైన పి ఎస్ బి, అజస్పిరిల్లం వాడకం వలన భూసారం పెంపొందించవచ్చని దేవసేనమ్మ పేర్కొన్నారు. మండల వ్యవసాయాధికారి కె. కిషోర్ బాబు మాట్లాడుతూ నెలలో సేంద్రియ కర్బనం పెంపొందించేందుకు ప్రభుత్వం 50శాతం సబ్సిడీతో పచ్చి రొట్ట పైర్లయిన జీలుగ, జనుము, పిల్లిపెసర విత్తనాలు అందిస్తుందన్నారు. సబ్సిడీ పోను కె జి జనుములు 44రూపాయలకు, పిల్లి పెసలు 67రూపాయలకు ఆర్ బి కె ల ద్వారా అందిస్తుందని ఆయన తెలిపారు. రైతులు తమ ఆధార్, పొలం పాసుబుక్




ల జెరాక్స్ కాపీలతో రైతు భరోసా కేంద్రాల్లో సంప్రతించాలని కిషోర్ బాబు పేర్కొన్నారు. ఈ సదస్సులో ఎం పి ఈ వో ఇంద్రాణి, వి ఏ ఏ ఈశ్వరయ్య, రైతులు పాల్గొన్నారు.

# ఆత్మకూరు లో ఘనంగా జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు



**ఆత్మకూరు, మేజర్ న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలో నటుడు జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలను సోమవారం ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని బిఎస్సార్ సెంటర్ లో నిర్వహించిన జన్మదిన వేడుకలలో తొలుత జూనియర్ ఎన్టీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ జూనియర్ ఎన్టీఆర్ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన భారీ కేకును అభిమానుల సందడి మధ్య కట్ చేశారు. అందరూ కేకు, స్వీట్లు పంచుకొని జూనియర్ ఎన్టీఆర్ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు అనంతరం ఎన్టీఆర్ అభిమాని మీరా మొహిద్దీన్ మాట్లాడుతూ జూనియర్ ఎన్టీఆర్ ఆంధ్ర ప్రదేశ్ వరకే కాకుండా ప్రపంచంలో పేరు గడిచేలా కూడా ప్రఖ్యాతిగాంచిన చిత్రాలను నిర్మిస్తూ మరింతగా పేరు ప్రఖ్యాతలు గడించాలని కోరారు. త్వరలో రానున్న దేవర సినిమా కోసం తామంతా ఎదురుచూస్తున్నామని చిత్రాన్ని ఘనవిజయం సాధించేందుకు తామంతా కూడా కృషి చేస్తామని తెలిపారు. అనంతరం పట్టణ ప్రజలకు స్వీట్లు పంచారు. మీరామొహిద్దీన్ తో పాటు ఈ కార్యక్రమంలో జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు సమీ,ఇర్ఫాన్,షారుక్,తరీక్,మొహమ్మద్, ఆరిఫ్, మన్సూర్, నాని, పజిల్, అరుణ్, హేమంత్, షాహిద్ తదితరులు హాజరయ్యారు.

# మహిమలూరులో ధ్యానం, విజ్ఞనం అందిస్తున్న మందిరం

**-పివిఆర్ సేవానిరతికి నిదర్శనం**

**-ఉచితహోమియో వైద్యం**

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** మండలంలోని మహిమలూరులో ఉపాధ్యాయుడు పి.వి.రమణయ్య స్వంత నిధులతో ఏర్పాటు చేసిన ధ్యానమందిరం ప్రజలకు బహుళప్రయోజనకరంగా ఉందని సర్వత్రా సంతృప్తి వ్యక్తం చేయడంతోపాటు ఆయన సేవానిరతికి నిదర్శనమంటున్నారు. ఒక గ్రామంలో ఇలాంటి ధ్యానమందిరం ఏర్పాటు అరుదైన విషయమంటున్నారు. ఈగ్రామానికి చెందిన పుట్టుబోయిన వెంకటరమణయ్య చెర్లోయడవల్లి ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడుగా పనిచేస్తూ స్వచ్ఛవిద్యాలయం అంశంలో ఈపాఠశాల ప్రథమంగా ఎంపికకాగా కేంద్రమంత్రి ప్రకాష్‌జవదేకర్ చేతుల మీదుగా రమణయ్య అవార్డు స్వీకరించారు. వృత్తిపట్ల గౌరవం, విధినిర్వహణలో అత్యంత అంకితభావం కలిగిన రమణయ్య గతంలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును కూడా పొందారు. పదోన్నతిపై ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడుగా పనిచేస్తూ ఆత్మకూరులో నివాసం ఉంటున్న రమణయ్య విధుల నిర్వహణ అనంతరం ఉదయం, సాయంత్రం తీరికవేళల్లో ఉచితంగా ప్రజలకు హోమియో వైద్యసేవలందిస్తుంటారు. సేవానిరతి, మంచి క్రమశిక్షణ కలిగిన రమణయ్య ధ్యానం విలువను గుర్తించారు. తమ ఇంటి పైభాగాన ఒక ధ్యాన కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ధ్యానం, యోగ గురించి ఇతరులకు అవగాహన కల్పిస్తూ వారు ధ్యానం చేసుకునే అవకాశం కల్పించారు. రమణయ్య తన జన్మభూమి అయిన మహిమలూరులో స్వంత స్థలంలో లక్షలాది రూపాయల వ్యయంతో ఒక ధ్యానమందిరాన్ని నిర్మించారు. తన తల్లిదండ్రులు పుట్టుబోయిన పెంచలయ్య-సుబ్బమ్మల జ్ఞాపకార్థం ధ్యానమందిరం ఏర్పాటు చేయడంతోపాటు వారిపేరుతో ఈకేంద్రంలో ఒక గ్రంథాలయం కూడా ఏర్పాటు చేశారు. ప్రతినిత్యం గ్రామస్థులు



ధ్యానం చేసుకొనడంతోపాటు అక్కడున్న పుస్తకాలను చదువుకుంటుంటారు. ఈమందిరం ద్వారా తమకు విజ్ఞనం, మానసిక ప్రశాంతత లభించడంతోపాటు ఆరోగ్యం కూడా సమకూరుతుందని గ్రామస్థులు చెబుతున్నారు. రమణయ్య ఆత్మకూరులో తమ ఇంటివద్ద ఉదయం, సాయంత్రం ప్రజలకు ఉచితంగా హోమియో వైద్యసేవలందించడంతోపాటు ఉచితంగా మందులు కూడా అందజేస్తుంటారు. ఆయన సతీమణి భారతి స్తానిక ఎల్‌ఆర్‌పల్లి ఉన్నత పాఠశాలలో జీవశాస్త్ర ఉపాధ్యాయినిగా పనిచేస్తున్నారు. తన సోదరుడు సామాజిక స్పృహ కలిగిన వ్యక్తి, జిల్లా బెస్తసంక్షేమసంఘ అధ్యక్షుడు, గతంలో పంచాయతీపాలకవర్గ సభ్యుడు, వాటర్‌షెడ్‌కమిటి చైర్మెన్‌గా వ్యవహరించిన శ్రీ వెంకటేశ్వరనాటకకళామండలి కార్యదర్శిగా కూడా కళామతల్లి సేవచేస్తుంటారు. ఆయన ఈ ధ్యానమందిర నిర్వహణ బాధ్యతలు చూస్తుంటారు. సెలవుదినాల్లో రమణయ్య ఈమందిరంవద్ద కూడా ఉచిత హోమియోవైద్య సేవలందిస్తుంటారని గ్రామస్థులు చెబుతున్నారు. మొత్తంమీద ఈ ధ్యానకేంద్రం గ్రామస్థులకు ఎంతో ప్రయోజనకరంగా ఉందని వారంతా చెబుతున్నారు.

# పెరుగుతున్న పొగాకు ధర

## హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు

**మర్రిపాడు మేజర్ న్యూస్:** జిల్లాలోని మర్రిపాడు మండలం డిసిపల్లి పొగాకు వేలం కేంద్రంలో పొగాకు ధరలు రోజురోజుకీ పెరిగి రికార్డు స్థాయిని సృష్టిస్తున్నాయి. వేలం ప్రారంభంలో కిలో గరిష్ట పొగాకు ధర 230 రూపాయలు పలికినప్పటికీ నేటికీ 309 కి చేరి రికార్డు స్థాయిలో నమోదు అవుతున్నాయి. దీంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. డీసీ పల్లి పొగాకు వేలం కేంద్రానికి సోమవారం రైతులు 740 పొగాకు బేడలను తీసుకురాగా వాటిలో 674 బాలలను వ్యాపారస్తులు కొనుగోలు చేశారు. వివిధ కారణాలవల్ల నోసేల్ 19 నోబిడ్ 26 సి.ఆర్.2 బిఆర్ 47 గా పరిగణించబడ్డాయి. వేలంలో వివిధ కంపెనీల వ్యాపారస్తులు పాల్గొని 2,34,33,096 కోట్ల రూపాయలను వెచ్చించి 85,386 వేల కేజీల పొగాకును కొనుగోలు చేశారు. కిలో గరిష్ట పొగాకు ధర 309 రూపాయలు పలుకుగా కనిష్టదర 205 పలికి సరాసరి మొత్తం మీద 274.44 అయింది.

# ఆత్మకూరు నియోజకవర్గం

### భూ సారానికి... సేంద్రియ ఎరువులే మేలు

### వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి



**అనంతసాగరం (మేజర్ న్యూస్)** రసాయనక ఎరువులు వాడకం, రైతు వారి యాజమాన్య పద్ధతులను పాటించకపోవడం వలన భూమి నిస్సారం అవుతుందని అది ప్రమాదకరమని మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రమైన అనంతసగరంలోని రైతు భరోసా కేంద్రాల్లో పి.ఎం ప్రణమ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సేంద్రియ ఎరువులను వాడకపోవడం వలన భూమి సహజ సిద్ధమైన ఉత్పాదక శక్తిని కోల్పోతుందని అన్నారు. తరచు భూ మట్టి నమూనా పరీక్షలను నిర్వహించి పశువుల పేడ పచ్చి రొట్ట ఎరువులు వాడకంతో భూసారాన్ని పెంచుకోవచ్చు అన్నారు. ప్రమాదపూరితమైన రసాయన ఎరువుల వాడకాన్ని ఎంత వీలైతే అంత తగ్గించుకుంటూ రావాలని రైతులకు ఆయన సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

### పెరమన సమీపం లో జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం



**సంగం(మేజర్ న్యూస్):** సంగం మండలం పెరమన సమీపం లో సోమవారం ఉదయం జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. రహదారి పక్కన ఆగివున్న లారీని ఆత్మకూరు వైపు నుండి నెల్లూరు వైపు వెళ్తున్న బైకు లారీ వెనుక భాగం లో ఢీకొట్టింది. ఈ ప్రమాదం లో బైకు నడుపుతున్న వ్యక్తి కి తీవ్రగాయలవడం తో 108 అంబులెన్స్ సహాయం తో ఆత్మకూరు వైద్యశాలకు తరలించారు. సమాచారం అందుకున్న ఎస్సై నాగార్జున రెడ్డి సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

### మేకపాటి విక్రమ్ రెడ్డి విజయం తథ్యం

**- జిల్లా వైసీపీ రైతు సంఘం ప్రచార కార్యదర్శి రవీంద్ర బాబు.**



**మర్రిపాడు (మేజర్ న్యూస్)** ఆత్మకూరు నియోజకవర్గం వైసీపీ అభ్యర్థి మేకపాటి విక్రమ్ రెడ్డి విజయం తథ్యమని జిల్లా వైసీపీ రైతు సంఘం ప్రచార కార్యదర్శి జి.రవీంద్ర బాబు సోమవారం ప్రకటనలో తెలిపారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చేసిన సంక్షేమ పథకాలను ప్రజలు గుర్తుపెట్టుకుని ఆశీర్వదించారని నమ్మకంగా ఉందన్నారు. రాష్ట్రంలోని ప్రతి ఒక్కరూ ప్రతి కుటుంబంలో లబ్ధి పొంది ఉన్నారనే ఉద్దేశంతోనే ఆయన్ను గెలిపించే విధంగా ఓటర్లు ముందుకు సాగారన్నారు. రాబోయే ఫలితాల్లో కచ్చితంగా ఆత్మకూరు ఎమ్మెల్యేగా మేకపాటి విక్రమ్ రెడ్డి గెలుపు పొందుతారని తప్పకుండా మంత్రి పదవి వస్తుందని తెలిపారు.

# ఉదయగిరి నియోజకవర్గం

## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు



**ఉదయగిరి మేజర్ న్యూస్.** ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ఎవరైనా శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ కర్నాటి ఇంద్రసేనారెడ్డి హెచ్చరించారు. సోమవారం పట్టణంలోని మెయిన్ బజార్, పం చాయతీ బస్టాండ్, సినిమాహాలువీధి, హరిజనపాళెం తదితర ప్రాంతాల్లో జిల్లా ప్రత్యేక పార్టీ పోలీసులతో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివాదాలు, ఘర్షణలకు దిగరాదని, అవాంఛనీయ సంఘ టనలకు పాల్పడితే సహించేదిలేదన్నారు. అనంతరం ప్రజలకు శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచిత ఒడుగుల కార్యక్రమం



**ఉదయగిరిమేజర్ న్యూస్.** స్థానిక ప్రగతి జూనియర్ కళాశాల ఆవరణలో రహమతుల్లిల్ అలమీన్ ట్రస్టు, చిన్న మసీదు ఆధ్వర్యంలో సోమవారం ముస్లిం చిన్నారులకు ఉచిత ఒడుగుల(ఖత్నా) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంతోపాటు పరిసర గ్రామాలకు చెందిన 80 మంది చిన్నారులకు ఖత్నా నిర్వహించారు. అనంతరం చిన్నారులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపి వహీద్. దస్తగిరిఅహ్మద్, యస్థాన్, ఉమాయిన్, జాఫర్మొహిద్దీన్, చిన్న మసీదు ట్రస్టు నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## మద్యంషాపుల నిర్వహణలో వేళలు మార్పు

**ఉదయగిరి మేజర్ న్యూస్.** ప్రభుత్వ మద్యం దుకాణాల నిర్వహణలో సమయాలను మార్పు చేసినట్లు ఎక్సైజ్ ఎస్ఐ పీర్ సోమవారం తెలిపారు. ప్రస్తుతం మద్యం దుకాణాలు ఉదయం 11 నుంచి రాత్రి 9 గంటలకు నడుస్తున్నాయ న్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఇక నుంచి ఉదయం 11 నుంచి రాత్రి 8 గంటల వరకే కొనసాగుతాయని ఆయన తెలిపారు.

# విజయంపై ఎవరి ధీమా వారిదే





## విజయంపై ఎవరి ధీమా వారిదే

**వింజమూరు మేజర్ న్యూస్** ఉదయగిరి నియోజకవర్గం సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో విజయంపై ఎవరి ధీమా వారు వ్యక్తం చేస్తున్నారు నియోజకవర్గంలో తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థిగా కాకర్ల సురేష్ పోటీలో ఉండగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున మేకపాటి రాజగోపాల్ రెడ్డి ప్రధానంగా పోటీలో ఉన్నారు వీరి విజయంపై ఎవరికి వారే ధీమాను వ్యక్తం చేస్తున్నారు నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రస్తుత ఎన్నికల్లో అత్యధిక శాతం ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు గత ఎన్నికల్లో 79 పైచిలుకు శాతం ఓటర్లతో తమ హక్కును వినియోగించుకోగాప్రస్తుతం 83.64 శాతం మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు ఈ అత్యధిక పోలింగ్ను దృష్టిలో ఉంచుకొని నువ్వా నేనా అనే విధంగా ఫలితాలు ఉన్నట్లు అంచనా వేస్తున్నారు విజయం మాదే అంటూ విశ్వాసాన్ని వ్యక్తం చేస్తున్నారు సుమారు 25 వేల పైచిలుకు మెజారిటీతో కాకర్ల సురేష్ విజయాన్ని సాధిస్తున్నాడని చెప్పుకుంటుండగా వైఎస్సార్సీపీ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి గత రికార్డులను బద్దలు కొట్టి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఉదయగిరి కోటపై ఎగరవేస్తారని వైసీపీ నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు ఏది ఏమైనా జూన్ నెల నాలుగో తేదీ వరకు ఎటు తేల్చుకోలేని పరిస్థితి ఏర్పడి ఉంది పల్లె ప్రాంతాలలో వైయస్ జగన్మోహన్ రెడ్డి అమలుపరుస్తున్న సంక్షేమ పథకాలే విజయానికి గుర్తుగా నిలుస్తాయని వైసీపీ నాయకులు చెప్తుండగా కాకర్ల సురేష్ అన్ని రకాల సంక్షేమ పథకాలను సొంత ఖర్చుతో అమలు చేస్తూ ప్రజలకు దగ్గరయ్యారని అంచేత అదనపు పోలింగ్ తెలుగుదేశం కి ఉంటుందని తెలుగుదేశం నాయకులు చెప్పుకొస్తున్నారు పరిశీలకులు మాత్రం ఎవరు విజయాన్ని సాధించిన తక్కువ మెజారిటీతోనే ఉంటుందని చెప్పుకొస్తున్నారు ఎవరు ఎన్ని అనుకున్న జూన్ 4వ తేదీ మాత్రం అసలు నిజం బయటకు వస్తుందని పలువురు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు

# పంట మార్పిడితో భూసారం వృద్ధి.

**-ఎప్పుడూ ఒకే పంట సాగు చేస్తే నష్టాలు**

**- చీడపీడల ఉధృతి ఎక్కువ**

**- పంట మార్పిడితో భూమిలో సేంద్రియ పదార్థాల వృద్ధి**

**-అధిక దిగుబడులు సాధించే అవకాశం**

**-ఉదయగిరి డివిజన్ వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు చెన్నారెడ్డి.**



**ఉదయగిరిమేజర్ న్యూస్.** ఒకే పాలం ఒకే పంటను సాగు చేయడం ద్వారా దిగుబడులు తగ్గుతాయని, పంటల్లో ఎదుగుదల ఉండదని చీడపీడల ఉధృతి అధికంగా ఉంటుందని వ్యవసాయ సంచాలకులు చెన్నారెడ్డి పేర్కొన్నారు., అందుకే పంటమార్పిడి పాటించాలని వ్యవసాయశాఖ అధికారులు సూచిస్తున్నారు. ఒకే పొలంలో వేర్వేరు పంటలను ఒక క్రమంలో సాగు చేస్తే అధిక ప్రయోజనాలు ఉంటాయని చెబుతు న్నారు. పంట మార్పిడితో కలిగే ప్రయోజనాలను ఉదయగిరి డివిజన్ వ్యవసాయశాఖ సహాయ సం చాలకులు చెన్నారెడ్డి రైతులకు వివరించారు. పంట మార్పిడితో ప్రకృతి వనరులు సమర్ధవంతంగా వాడుకోవచ్చని తెలిపారు తక్కువ పెట్టుబడితో భూసారానికి ఇబ్బంది లేకుండా అత్యధిక లాభం " పొందవచ్చని వివరించారు. ఖరీఫ్ సీజనకు సిద్ధమ వు తున్న నేపథ్యంలో వంట మార్పిడి ఆవశ్యకతపై రైతులకు ప్రయోజనకరమైన సూచనలు చేశారు.

ఒకే వంట సాగుతో కలిగే నష్టాలు.

వేరు వ్యవస్థ ఒకే లోతుకు పోవడం వల్ల ఆ లోతు వరకు ఉన్న పోషకాలు మాత్రమే వినియోగించు కుంటాయి.

ఏటా ఒకే పంట పండించడం వల్ల చీడపీడలు, కలుపు బెడద ఎక్కువగా ఉంటుంది. పైరు కూడా అభివృద్ధి చెందదు. దిగుబడులు తగ్గుతాయి. రైతులకు పెట్టుబడి భారం పెరుగుతుంది.

నేల కోతకు గురవుతుంది. పండిన పంట కూడా నాణ్యతగా ఉండదు. ఫలితంగా గిట్టుబాటు ధర లభించదు. దీంతో రైతులకు నష్టం వచ్చే అవకాశం ఉంది.

మార్కెట్ సమస్యలు ఎదురవుతాయి. పాటించాల్సిన జాగ్రత్తలు

ఎక్కువ లోతు వేర్లు ఉన్న పైర్లు తక్కువ లోతు గల పైర్లు ఒకదాని తర్వాత ఒకటి సాగు చేయాలి. ఉదాహరణకు వరి-అపరాలు, జొన్న-పత్తి

నేలను నిర్వీర్యం చేసే పంటలను, సారాన్ని అభి వృద్ధి చేసే పంటలను ఒకదాని తర్వాత ఒకటి సాగు చేసుకోవాలి. ఉదాహరణకు మొక్కజొ న్న-ఆపరాలు

**పంట మార్పిడితో లాభాలు**

వరిపంట సాగు చేసే ముందు వచ్చిరొట్ట పైర్లు సాగు చేయడం పల్ల భూసారం పెరుగుతుంది. సేం ద్రియ పదార్థం భూమిలో ఎక్కువగా ఉండడం వల్ల పైరు ఏపుగా పెరుగుతుంది. వరి తర్వాత అవ రాలు, వేరుశనగ, సోయాచిక్కుడు లాంటి పైర్లు సాగు చేయడం వల్ల భూమిలో సేంద్రియ పదార్థం బాగా వృద్ధి చెందుతుంది. దీంతో పంటపై వచ్చే సిలీంద్రాల ఉధృతి తగ్గుతుంది. వరి తర్వాత చిక్కుడు జాతికి చెందిన శనగ, పెసర, మినుము, వేరుశనగ సాగు వల్ల వాణి వేర్లలోని రైజోబియన్ బ్యాక్టీరియా గాలిలోని నత్రజనిని తీసుకుంటాయి. వేర్లలో బుధువులు మాదిరి ఏర్పడి తర్వాత సాగు చేసే పంటలకు మంచి సారాన్ని అందిస్తాయి. పంట మార్పిడితో మంచి దిగుబడులు.

ఉదయగిరి సబ్ డివిజన్లో రైతులు ఏటా ఒకే పం టను సాగు చేస్తున్నారు. నీటిపారుదల కింద ఎప్పుడూ వరిపంట తప్ప వేరే పంట సాగు చేయడం లేదు. దీంతో వరిలో చీడపీడల బెడద ఎక్కువై సాగు ఖర్చులు పెరుగుతున్నాయి. దీనిని నివారించుకునేందుకు వంకు మార్పిడి విదానం చాలా శ్రేష్టమైంది. దీనిపై రైతులు అవగాహన పెం చుకోవాల్సి ఉంది. పంట మార్పిడి వలన కలిగే ప్రయోజనాలను రైతులు ఒకసారి అనుభవంలోకి వస్తే ఆ విధానమే కొనసాగిస్తారు. వ్యవసాయ అది కారులు, సిబ్బంది గ్రామాల్లో పంటమార్పిడి విధా నంపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది.పంట మార్పిడి విధానం ద్వారా అనేక లాభాలు ఉన్నాయి. వీటిపై రైతులు అవగాహన పెంచుకోవాలి

# 50% సబ్సిడీతో రైతులకు పచ్చిరొట్ట విత్తనముల సరఫరా

**ఉదయగిరి మేజర్ న్యూస్.** పంట పొలాలకు ఎంతో మేలు చేసి నేలను సారవంతం చేసే పచ్చిరొట్ట విత్తనాలను 50 శాతం సబ్సిడీతో రైతులకు సరఫరా చేయుటకు సిద్ధంగా ఉన్నట్లు మండల వ్యవసాయ అధికారి %ూ%.ఆంజనేయులు నాయక్ సోమవారం ఓ ప్రకటన లో తెలిపారు. 50% సబ్సిడీ ధర పోను రైతులు 10 కేజీల జీలుగలు కొరకు 440/- రూపాయలు, 10 కేజీల జనుములు కొరకు 440/- రూపాయలు, 8 కేజీల పిల్లి పెసర కొరకు 536/- రూపాయలు తమ యొక్క రైతు భరోసా కేంద్రాలలోని వ్యవసాయ సహాయకుని ద్వారా నగదు చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. ఒక ఎకరాకు ఒక సంచి పచ్చిరొట్ట విత్తనాలు చొప్పున అధికంగా ఐదు ఎకరాల వరకు రైతులు ఈ అవకాశాన్ని పొందవచ్చు అని తెలిపారు. రసాయన ఎరువుల



వాడకం వలన భూమిలోని సహజ సిద్ధమైన పంటలకు మేలు చేసే సూక్ష్మజీవులు అంతరించటంతో పాటు పంట పొలాలు నిస్సారమవుతున్నటువంటి తరుణంలో పచ్చి రొట్ట ఎరువులను వాడినట్లయితే భూమిలో సేంద్రియ కర్బన శాతం పెంచడంతోపాటు స్థూల మరియు సూక్ష్మ పోషకాలను మొక్కలకు అందుబాటులో ఉంచుటకు తోడ్పడుతాయని తెలిపారు. అలాగే సమస్యాత్మకమైన చౌడు భూములలో పచ్చి రొట్ట ఎరువులు సాగు రైతులకు ఎంతో మేలు చేస్తాయన్నారు.

# సర్వేపల్లి నియోజకవర్గం

## అంగరంగ వైభవంగా పోతురాజు గంగమ్మ కొలుపు

### మేళతాళాలు, తప్పెటలతో మాతమ్మ చిందులతో యాదవ రాజుల వీరతాళ్ళతో మారుమోగిన ముత్యాలపేట



**పొదలకూరు మేజర్ న్యూస్..** మండలంలోనే బిరుదవోలు పంచాయతీ పరిధిలోని ముత్యాలపేట గ్రామంలో వెలసియున్న పోతురాజు పోలేరమ్మ గంగమ్మల దేవస్థానంలో పోతురాజు కొలుపు సోమవారం అంగరంగ వైభవంగా జరిగింది. గ్రామానికి చెందిన కండె రామయ్య రంగమ్మ కుటుంబసభ్యులు ఈ కొలుపు మహోత్సవాన్ని నిర్వహించారు. కరోనా సమయంలో రంగమ్మ బ్లాక్ ఫంగస్ తో అనారోగ్యానికి గురయింది. దీంతో రంగమ్మ ఆరోగ్యం కుదుటపడితే కొలుపు చేస్తామని పోతురాజుకు, గంగమ్మకు మొక్కుకున్నారు. ఈ నేపథ్యంలో రంగమ్మ ఆరోగ్యం బాగుపడడంతో గ్రామ కొలుపు మహోత్సవం వైభవంగా నిర్వహించారు. మొక్కుబడిలో భాగంగా గ్రామం చుట్టు పక్కల గ్రామాల యాదవ్ రాజులకు ముడుపులు కట్టి ఆహ్వానించారు. బంధువులతో గ్రామస్తులతో మాట్లాడుకొని గ్రామస్తులందరూ కలిసి, మేళతాళాలు, తప్పట్లతో మాతమ్మ చిందులతో అంగరంగంగా వైభవంగాకొలుపు మహోత్సవాన్ని జరిపారు. మహిళా భక్తులు పొంగళ్ళు పెట్టారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల నుంచి బంధువులు ఈ కొలుపు మహోత్సవంలో పాల్గొన్నారు.

## ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి: రూరల్ డిఎస్పి వీరాంజనేయరెడ్డి



**తోటపల్లి గూడూరు మేజర్ న్యూస్:** తోటపల్లి గూడూరు పోలీసు స్టేషను పరిధిలో 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉందని ప్రజలు సహకరించాలని నెల్లూరు రూరల్ డిఎస్పి వీరాంజనేయ రెడ్డి అన్నారు. రాష్ట్ర మరియు జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జిల్లాలోని నెల్లూరు రూరల్ డివిజన్ పరిధిలో 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉందని నెల్లూరు రూరల్ డిఎస్పి వీరాంజనేయ రెడ్డి తెలిపారు. ఈ యాక్ట్ ప్రకారం ప్రజలు ఎవరు అనుమతి లేనిదే సభలు, సమావేశాలు, ర్యాలీలు, ధర్నాలు నిర్వహించరాదని అన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగేలా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడరాదుఅని తెలిపారు. నిబంధనలకు చట్ట విరుద్ధంగా చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని నెల్లూరు రూరల్ డివిజన్ డీఎస్పీ వీరాంజనేయ రెడ్డి.

# గవర్నర్ పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు



## - కలెక్టర్ ఎం హరి నారాయణన్

**నెల్లూరు /వెంకటాచలం ( మేజర్ న్యూస్ )** రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ జిల్లా పర్యటనకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఎం హరి నారాయణన్ అధికారులు ఆదేశించారు. ఈనెల 22న వెంకటాచలం మండలం కాకుటూరులోని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ స్నాతకోత్సవ వేడుకలకు గవర్నర్ విచ్చేస్తున్న సందర్భంగా సోమవారం పోలీస్ పరేడ్ మైదానంలో గవర్నర్ పర్యటనకు సంబంధించిన హెలీపాడ్ ఏర్పాట్లను జిల్లా ఎస్పీ ఆరిఫ్ ఆఫీస్ తో కలిసి కలెక్టర్ పరిశీలించారు.

**సభా ప్రాంగణాన్ని పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ.**

కాకుటూరులోని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో రాష్ట్ర గవర్నర్ పాల్గొనే సభా ప్రాంగణం వద్ద ఏర్పాట్లను కలెక్టర్, ఎస్పీ పరిశీలించారు. స్నాతకోత్సవ వేడుకకు హాజరుకానున్న అతిథులు, విద్యార్థుల సంఖ్య, చేపట్టిన ఏర్పాట్ల వివరాలను వైస్ ఛాన్సర్ జీఎం సుందరవల్లి, రిజిస్ట్రార్ రామచంద్రారెడ్డిని అడిగి తెలుసుకున్నారు. వర్షం వచ్చినా ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. అన్ని శాఖల సిబ్బంది సమన్వయంతో పనిచేసి గవర్నర్ జిల్లా పర్యటనను విజయవంతం చేయాలని కలెక్టర్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. పోలీసు అధికారులు బందోబస్తు, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు అంబులెన్సులు, ఇతర వైద్య సదుపాయాలు సిద్ధం చేసుకోవాలని, విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ సరఫరాకు ఆటంకం లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. లయజనింగ్ అధికారులు అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలన్నారు. గవర్నర్ పర్యటనకు పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ ఆరిఫ్ హాఫీజ్ తెలిపారు. కలెక్టర్ వెంట జాయింట్ కలెక్టర్ సేదు మాధవన్, డిఆర్డిఏ పిడి సాంబశివారెడ్డి, నుడా విసి బాపిరెడ్డి, డిఎస్పి వీరాంజనేయ రెడ్డి, డిఎం అండ్ హెచ్ ఓ పెంచలయ్య, ఆర్ అండ్ బి ఎస్ఈ అశోక్ కుమార్ తదితరులున్నారు.

# ఏ.పీ చూపు...... సర్వేపల్లి వైపు

## -ఆనవాయితీగా ఇక్కడ గెలిచిన వారికి మంత్రి పదవులు.



కాకాణి. గోవర్ధన్ రెడ్డి,
వైస్సార్సీపీ అభ్యర్థి



సోమిరెడ్డి. చంద్రమోహన్ రెడ్డి,
తెలుగుదేశం పార్టీ అభ్యర్థి

**తోటపల్లి గూడూరు (మేజర్ న్యూస్ )** నెల్లూరు జిల్లా లోని సర్వేపల్లి నియోజకవర్గానికి ఆంధ్రప్రదేశ్ లో ప్రత్యేకత ఎంతో ఉంది. ఇక్కడ ప్రాతినిధ్యం వహించిన శాసనసభ్యులు మంత్రి పదవులు ప్రభుత్వ విప్ గా పనిచేసి గుర్తింపు తెచ్చుకున్నారు. నియోజకవర్గాల పునర్విభజన తర్వాత సర్వేపల్లి నియోజకవర్గంలోని ఇందుకూరుపేట కోవూరు నియోజకవర్గంలోకి పోవడం రాపూరులోని పొదలకూరు సర్వేపల్లి నియోజకవర్గంలో చేరడంతో అనేక మార్పులు చోటు చేసుకున్నాయి. గతంలో సెంటిమెంట్ ప్రకారం గెలిచిన పార్టీ అధికారంలోకి వస్తుందన్న అభిప్రాయం గతంలో ఉండేది. 2014లో ఈ అభిప్రాయం తప్పి తెలుగుదేశం అధికారంలోకి రావడం జరిగింది. ఈ నియోజకవర్గం నుంచి ఎంతోమంది కాంగ్రెస్ పార్టీ,తెలుగుదేశం పార్టీ ల నుంచి ఎన్నికై పదవులు పొందారు. రెండు పర్యాయాలు కాంగ్రెస్ నుంచి పోటీ చేసి గెలిచిన సివి శేషారెడ్డి,మాజీ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్ధన రెడ్డి పాలనలో ప్రభుత్వ విప్ గా గుర్తింపు పొందారు. ఆ తర్వాత రెండు పర్యాయాలు విజయం సాధించిన సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఐదు శాఖల మంత్రిగా పేరు ప్రఖ్యాతులు పొందారు. ఇందుకూరుపేట మండలం సోమిరెడ్డికి కంచుకోటగా ఉండేది. ఆ మండలం కోవూరు నియోజకవర్గంలో చేరడంతో సోమిరెడ్డికి కష్టాలు తెచ్చిపెట్టాయి. పొదలకూరు మండలం సర్వేపల్లి లో చేరడంతో మంత్రి కాకాణి గోవర్ధన రెడ్డి సొంత మండలం కావడం తండ్రి రమణారెడ్డి కుటుంబ ప్రతిష్టలు అభివృద్ధి కార్యక్రమాలు గోవర్ధన్ రెడ్డికి బాగా కలిసి రావడం ఇప్పటికీ ఆ మండలం లో కాకాణి ప్రతిష్ట చెక్కుచెదరకుండా ఉండడం గమనార్హం. ప్రస్తుత 2024 ఎన్నికల్లో వైస్సార్సీపీ నుంచి గోవర్ధన రెడ్డి,టిడిపి నుంచి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి బరిలో ఉన్నారు. మంత్రి కాకాణికిపటిష్టమైన యంత్రాంగం,మంత్రాంగంనాయకత్వ పటిమ నియోజకవర్గంలో అలుపెరుగని రీతిలో పర్యటించి అభివృద్ధి పనులు గుర్తు చేయడం ముఖ్యమంత్రి ద్వారా అమలైన 95% చెప్పిన హామీలు అమలు కావడంఆయనకు కలిసి వస్తుందన్న అభిప్రాయంలో వైకాపా నేతలు దృఢవిశ్వాసంతో ఉన్నారు. ఇక టిడిపి అభ్యర్థి మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అనేకసార్లు ఓటమి చెందడం తో రెట్టింపు పైన ఉత్సాహంతో క్యాడర్ను అప్రమత్తం చేసి తన తప్పు ఏమీ లేకపోయినా నియోజకవర్గ ప్రజలు ఓడించారని నిత్యం ప్రజా సమస్యలపై నియోజకవర్గంలో మంత్రి కాకాణిపై విమర్శలు సంధిస్తూ తనను ఈసారి గెలిపించాలన్న సానుభూతి మాటలు ఎక్కువ మందిని ఆకర్షించాయని చెప్పవచ్చు. ఎన్డీఏ కూటమి అధికారంలోకి వస్తుందన్న సంకేతాలతో యువత మహిళలు ఆయా పోలింగ్ బూతులలో బారులు తీరి నిరీక్షించడం తమకు కలిసి వస్తుందన్న గంపెడాశతో టిడిపి శ్రేణులు తమ తమ లెక్కలు వేసుకుంటున్నారు. వైకాపా బలంగా ఉన్నచోట్ల కూడా ఈ మార్పు స్పష్టంగా కనిపించిందని చెప్పవచ్చు. కొన్ని నియోజకవర్గాలలో ఆయా స్థానిక సమస్యలపైవైకాపా నేతలలో ఏదో తెలియని అసంతృప్తికొంత వ్యతిరేకత చోటు చేసుకుందని చెప్పడంలో సందేహం లేదు. ఇందుకు ఉదాహరణగా తోటపల్లి గూడూరు మండలంలోని అతిపెద్ద పంచాయితీలు కోడూరు వరిగొండ చెప్పవచ్చు. ఇక్కడ వైకాపా మెజారిటీ సాధిస్తే వైకాపా నేతలు ఈ కృషి తమదని లేకపోతే మరో నేతపై ఈ ప్రభావాన్ని నెట్టడానికి చూడడం జరుగుతుంది. సోమిరెడ్డికి నియోజకవర్గాలలో తగిన నాయకత్వం లేకపోయినప్పటికీ టిడిపి శ్రేణులు కార్యకర్తలు పార్టీ పై సోమిరెడ్డి పై అభిమానంతో రెట్టించి పనిచేసి ఆయాబూతులలో ఏజెంట్లను సమర్ధవంతంగా పెట్టి వైకాపాకు ధీటుగా పనిచేయడం ద్వారా తమ నేత గెలుపు ఖాయమన్న రీతిలో ఉన్నారు. టిడిపి పంపిణీ చేసిన 80 శాతం నిధులు పార్టీలు చూడకుండా పంచడం కలిసి రాగా 70శాతం వైకాపా పంపిణీ చేసిన నిధులు కొన్నిచోట్ల చాలక స్థానిక నేతలు తలలు బాదుకోవడం జరిగింది. సర్వేపల్లి నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 2,32,011 ఉండగా 1,94,08 ఓట్లు పోల్ కావడం 83.88శాతం గతంలో కంటే సాధించడం సర్వేపల్లి లో ఎన్నడూ లేని విధంగా 2009 నుంచి 2019 వరకు కంటే అధిక శాతం ఓటింగ్ ఇరు పార్టీలను కలవర పెడుతున్నాయి. ఏది ఏమైనా పొదలకూరు మండలంలో పోలైన 48 వేల 553 ఓట్లు 81.01శాతం సర్వేపల్లి భవిష్యత్తును నిర్ణయించనున్నాయి . ఉప్పెనలా ఎగిసిపడిన మహిళ యువత ఓటర్ చైతన్యం ఏ పార్టీకి అనుకూలంగా మారనుందో ఎన్నికల కౌంటింగ్ తర్వాత మాత్రమే తేలనుంది.

# ఎన్టిఆర్ జన్మదినం సందర్బంగా ఆహార పొట్లాలు, వాటర్ బాటిల్లు, పంపిణి...

**పొదలకూరు మేజర్ న్యూస్..** మండలంలోనే తాటిపర్తి గ్రామంలో హను సేవా సమితి వృధా శ్రమంలో జూనియర్ ఎన్టిఆర్ జన్మదినం సందర్భంగా వృద్దులకు పొదలకూరు మండల ఎన్టిఆర్ అభిమానులు ఆహార పొట్లాలు పంపిణి చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మా అభిమాన హీరో జన్మదినం రోజు వృద్దులకు ఆహార పొట్లాలు, వాటర్, బాటిల్లు, పంపిణి చేయండి చాలా సంతోషంగా ఉంది. అదేవిధంగా ఇటువంటి జన్మదిన రోజులు మరెన్నో మా హీరో జరుపుకోని మున్ముందు మరెన్నో మంచి మంచి సినిమాలు తీయాలనీ తెలిపారు.



## ఉత్తరం పేట రామాలయం కమిటీ సభ్యునికి జన్మదిన శుభాకాంక్షలు ప్రముఖులు.



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు మరియు ఉత్తరం పేట రామాలయం గుడి కమిటీ సభ్యులు స్నేహశీలి మరియు ఆర్యవైశ్యల్లో మంచి తనముతో ప్రముఖ స్థానాన్ని సంపాదించుకున్న కొత్తూరు వెంకటకృష్ణ 60 సంవత్సరాలు పూర్తి చేసుకుని 61వ సంవత్సరాలకు అడుగు పెట్టుకున్న సందర్భంగా ఆయనకు కావలి ఆర్యవైశ్య ప్రముఖులు, వ్యాపారవేత్తలు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ, వారు వ్యాపార అభివృద్ధిలో దిన,దినము ఉన్నత స్థితిలో ఉండాలని దేవుని దీవెనలు ఆశీర్వాదాలు ఎప్పుడు పెద్దలు ఆశీర్వదించారు.

## జిల్లాలో పలు చోట్ల కార్డన్ సర్చ్ ఆపరేషన్ నిర్వహణ - ఎస్పి హాఫీజ్





**నెల్లూరు క్రైమ్ (మేజర్ న్యూస్)**శాంతి భద్రతలను పరిరక్షణ, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు అణచివేత, దొంగతనాల నివారణ, అసాంఘీక శక్తుల ఏరివేతే కార్డన్ సర్చ్ ఉద్దేశ్యమని జిల్లా ఎస్పీ ఆఫీస్ తెలిపారు. నెల్లూరు నగరంతో పాటు జిల్లాలోని పలు ప్రాంతాల్లో వేదాయపాలెం, కావలి 2 టౌన్, ఉదయగిరి, వి సత్రం, ఆత్మకూరు, సైదాపురం, బుచ్చి, గూడూరు గూడూరు, ముత్తుకూరు పరిధిలలో కార్డన్ సర్చ్ నిర్వహించడం జరిగిందన్నారు.సామాన్య ప్రజలలో ధైర్యం నింపుతూ పోలీసు వ్యవస్థ పట్ల విశ్వాసం పెంచటానికి ఈ కార్డన్ సర్చ్ ఆపరేషన్ చేస్తున్నావని చెప్పారు. ఈ ఆపరేషన్ లక్ష్యం పరారీలో ఉన్న నేరస్తులను గుర్తించి అదుపులోకి తీసుకోవడం, చోరీ సొత్తు, అనుమానంగా ఉన్న రికార్డులు లేని అన్నీ వస్తువులు, వాహనాలు, అక్రమ మద్యం, ఆయుధాలు, పేలుడు పదార్ధాలు, మాదక ద్రవ్యాలు వాటివి గుర్తించి స్వాధీన పరుచుకోవడం జరిగిందన్నారు. సరైన పత్రాలు లేని 40 బైకులు , 1 ఆటో స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు.ప్రత్యేక కార్యాచరణ ద్వారా జిల్లాలో హింసాత్మక చర్యలు అరికట్టుటకు ప్రణాళికలు,చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు, ఉపేక్షించేది లేదని, ఆయా పరిధిలోని గ్రామాలలోని ప్రతి ఇంటిని క్షుణ్ణంగా పరిశీలించినట్లు జిల్లా ఎస్పీ పేర్కొన్నారు.

# ఘనంగా జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజు సంబరాలు.



**కావలి మేజర్ న్యూస్:**కావలి పట్టణములు జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా కావలి మానస థియేటర్ ఎదురుగా ఉన్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు ఆఫీస్ దగ్గర నెల్లూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర మరియు పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు ఆధ్వర్యంలో సోమవారం భారీ కేకును కట్ చేసి అభిమానులకు పంపిణీ చేశారు. పుట్టినరోజు సందర్భంగా జూనియర్ఎన్టీఆర్ కి శుభాకాంక్షలు తెలియజేస్తూ, అనంతరం మన్నవ రవిచంద్ర మాట్లాడుతూ, రాష్ట్రంలో రాబోయేది తెలుగుదేశం పార్టీ ప్రభుత్వమే రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారం ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడం ఖాయమని రామరాజ్యం రానున్నదని రానున్న ప్రభుత్వంలో రాష్ట్ర ప్రజలు సుభిక్షంగాను, సంతోషంగానూ ఉంటారని, అలాగే కావలి నియోజకవర్గ ఎండీఏ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి అత్యధిక మెజార్టీతో గెలవబోతున్నారని కావలి ప్రజలు వారిని ఆశీర్వదించినందుకు ఎంతో ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ టౌన్ అధ్యక్షులు గునుపూడి కృష్ణ మరియు ఎన్టీఆర్ ఫ్యాన్స్, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కన్నీటి రోదన.... జలాశయ ఆవేదన

**-శిధిలమైన గేట్ల రోప్ వ్యవస్థ**
**-పిచ్చి మొక్కలతో పరిసరాలు**
**-ప్రాజెక్టు గోడలకు బీటలు**
**- నీటి లీకేజీ తో వృధాగా జలాలు**
**-పనులు ప్రతిపాదనలకే పరిమితం**
**-వేధిస్తున్న నిధుల కొరత**
**-అధికారుల్లోనూ అదే నైరాస్యం**





**అనంతసాగరం (మేజర్ న్యూస్)**లక్షలాది ఎకరాలను సస్యశ్యామలం చేస్తోంది. అంతర్ రాష్ట్ర బహుళ ప్రయోజనా కారిగా ఉంది. జిల్లాకే తలమానికంగా విరాజుల్లుతోంది. ఎన్నో ఉప్పెనలను తట్టుకుని నిలబడింది. అయితే ప్రభుత్వాల నిర్లక్ష్యం, గుత్తేదారుల ఇస్తారాజ్యం, అధికారుల అలసత్వం వెరసి జలాశయానికి శాపమై తుదకు శిధిల శల్యమై నన్ను పట్టించుకునే వారే లేరా అంటూ బేలగా ఎదురు తెన్నులు చూస్తూ కన్నీరోడుతున్న ప్రాజెక్టు వైనం.సోమశిల అనగానే పచ్చని కొండలు నడుమ నిర్మించబడ్డ ప్రాజెక్టు గుర్తొస్తుంది. 19 కోట్ల రూపాయల ప్రతిపాదన వ్యయంతో కేవలం 33 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యంతో నిర్మించ ఉద్దేశించబడింది. పెన్నా డెల్టా ఆయకట్టు 2.7 లక్షల ఎకరాలకు సాగునీరు ఇవ్వాలన్న ప్రాథమిక లక్ష్యాన్ని విస్తృతం చేస్తూ 7.6 లక్షల ఎకరాల ఆయపెట్టుకు విస్తరించింది. ప్రస్తుతం 78.9 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యం చేసే స్థాయికి సోమశిల జలాశయం చరిత్ర సృష్టించింది. ఈ పరిణామం ఒక్క సంవత్సరంలో జరిగింది కాదు ఎన్నో రెవిన్యూ, అటవీ, ఆటంకాలు అధికమించి మీ స్థాయికి చేరింది. జలాశయం పై ఆధారపడి ప్రత్యేక ఆయకట్టు విస్తరణ పెరుగుతుందే తప్ప తగ్గుతున్న పరిస్థితులు లేవు. ఇలా జిల్లా సాగు, త్రాగు నీటి అవసరాలకు భాండాగారిగా ఉన్న సోమశిల జలాశయం ప్రస్తుతం ప్రభుత్వ సరైన నిర్వహణ, ఆదరణ లేక దుర్భర పరిస్థితులను ఎదుర్కొంటోంది.

### కాలం చెల్లిన రోప్ వ్యవస్థ

జలాశయ్య క్రస్ట్ గేట్ల సంబంధించి కీలకమైన రోప్ వ్యవస్థ నాలుగు దశాబ్దాలు పైగా సేవలందించి నేడు శిథిలమై ఎప్పుడు తెగిపోతుందో తెలియని దుస్థితి ఏర్పడింది. 12 గేట్లకు సంబంధించి రోప్ లను మార్చాల్సిన పరిస్థితి నెలకొని ఉంది. ఎందుకు సుమారు కోటి 50 లక్షల రూపాయలు నిధులు కావాల్సి ఉంది. ప్రాజెక్ట్ అధికారులు పలుమార్లు ప్రతిపాదనలు పంపి అనుమతి పొందిన నిధుల కేటాయింపు విషయంలో విఫలం చెందుతోంది. ప్రస్తుతం 11వ గేటు రోప్ ఎప్పుడు తెగ పడుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. ఎస్ ఎఫ్ సి కెనాల్ లోని ఉన్న మూడు స్లూయిస్ గేట్ల పరిస్థితి మరింత దారుణంగా ఉంది. వాటిని పైకి లిఫ్ట్ చేసిన క్రిందికి పూర్తిగా దిగని పరిస్థితి ఉంది. గేట్ల మరమ్మతులు చేసేందుకు ప్రస్తుతం జలాశయంలో అట్ట అడుగున ఉన్న నీటి నిల్వ నేపథ్యంలో మంచి అనుకూల పరిస్థితులు ఉన్నాయి. అయితే ప్రభుత్వం, అధికారులు ఆ దిశగా గత కొన్నేళ్లుగా దృష్టి సారించడం లేదు. జలాశయంలో పూర్తి సామర్థ్యం వేర నీటి నిల్వ ఉండిన చాలా సందర్భంలో లక్షల రూపాయలు వెచ్చించి మరి గజ ఈతగాళ్లతో గేట్ల మధ్య లీకేజీని అరికట్టేందుకు ఆపసోపాలు పడేవారు. పనులకు అనుకూలత ఉన్న సమయాన్ని వినియోగించుకోకుండా ఇలాంటి చర్యలు అవసరమా అని ఆయా అధికారులను గతంలో వాదనలు జరిగేవి.

### గోడలకు బీటలు ఎటు చూసినా పిచ్చి మొక్కలు

సాధారణంగా ఏ నిర్మాణాల కైనా వాటి మనుగడ కు కొంతకాలం మన్నిక ఉంటుంది. అయితే సోమశిల ప్రాజెక్టు వద్ద పలు అభివృద్ధి పనులు, పవర్ ప్లాంట్ నిర్మాణాలు నేపథ్యంలో నియంత్రణ బ్లాస్టింగ్ పనులు చేపట్టక హెచ్చుతాయి ప్రకంపనలను కలిగించిన సంఘటనలు జరిగి ఉన్నాయి. సోమశిల గ్రామ ప్రాంత నివాస గృహాలు అదురుతున్నాయని కొందరు గ్రామస్తులు బ్లాస్టింగ్ పనులను ఆపిన సందర్భాలు ఉన్నాయి. క్రమంలో ప్రాజెక్టు పియర్స్ గోడలు, ఇతర ప్రాంతాల్లో అంతకు ముందు ఉన్న సన్నని నిధులు క్రమంగా విస్తరించాయి అన్న అభిప్రాయం అప్పట్లో ఉద్యోగుల్లోనే వ్యక్తమైంది. డౌన్ స్ట్రీమ్ ప్రాంతంలో గత ఏడాది వరకు అభివృద్ధి పనుల్లో భాగంగా నిర్వహించిన బ్లాస్టింగ్ పనుల తీవ్రత రగడకు తీవ్ర విమర్శలకు



తావిచ్చింది. ఇక దుర్భరంగా ఉన్న జలాశయ పరిశ్రమ ప్రాంతాలను గమనిస్తే ఎర్త్ డ్యాం ప్రాంతంలో, ప్రాజెక్ట్ పరిసరాలలో ఎక్కడ చూసినా పిచ్చి మొక్కలు, ముళ్లపొదలే దర్శనమిస్తున్నాయి. వాస్తవ పరిస్థితులను పరిశీలిస్తే పనుల నిర్వహణకు గత దశాబ్ద కాలంగా మ్యాన్ మజ్దూర్ సిబ్బంది కొరత వేధిస్తోంది. నిర్వహణలో భాగంగా వాస్తవంగా ఉండాల్సిన ఉద్యోగుల సంఖ్యలో కనీసం నాలుగవ వంతు కూడా సిబ్బంది లేకపోవడం ఈ దుస్థితికి కారణం అని అధికారులు అంటున్నారు.

### నీటి లీకేజీ తో జలాలు ఏటి పాలు

ఏ కాలంలోనూ నీటికి ఉన్న ప్రాధాన్యత మరి దేనికి ఉండదు అనడంలో సందేహం లేదు. ఇక కరువు కష్ట కాలంలో ప్రతి నీటి చుక్క అత్యంత విలువైనదిగా పరిగణిస్తారు. ప్రతి వర్షపు నీటిని ఒడిసిపట్టి రిజర్వాయర్లు, జలాశయాలు, చెరువుల్లో అతిభద్రంగా నిలువ చేసుకొని కష్టకాలంలో వాటిని వాడుకునేందుకు సమగ్ర నీటి యాజమాన్య పద్ధతులు కొనసాగుతున్న. అయితే సోమశిల ప్రాజెక్టు వద్ద నిత్యం నీటి లీకేజీ, సి పేజీ ఉంటూ విలువైన జలాలు ఏటి పాలు అయ్యేందుకు శాపంగా మారింది. ప్రస్తుతం జలాశయంలో నీటి నిల్వ 11 టీఎంసీలకు దిగజారిపోయి ఉన్నాయి. ఈ నేపథ్యంలో 11 12 క్రస్ట్ గేట్ల దిగువల ఉన్న స్లు ఇస్ గుండా నిత్యం పదుల సంఖ్యలో లీకేజీ రూపంగా నీరు వృధాగా వెళ్ళిపోతుంది. నీటి లీకేజీలు అరికట్టేందుకు చిన్నపాటి మరమ్మతులు కూడా అధికారులు చేపట్టక పోవడమే ఇందుకు ప్రధాన కారణం అనడంలో సందేహం లేదు. ఈ వృధా వేసవికాలంలో జిల్లా వాసుల త్రాగునీటి ఇక్కట్లను మరింత జటిలం చేయనున్నది.

### అధికారుల్లో వీడని అలసత్వం

సోమశిల ప్రాజెక్టు అధికారులు జలాశయ సమగ్ర నిర్వహణ, వృధా నీటి నివారణ, ప్రభుత్వాలకు జిల్లా అధికారులకు క్షేత్రస్థాయి దుర్భర పరిస్థితులను నివేదించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు అన్న ఆరోపణలు ఆది నుండి వస్తూనే ఉన్నాయి. ఇకనైనా ప్రభుత్వాలు జిల్లా అధికారులు సోమశిల ప్రాజెక్టు దయనీయ స్థితిపై దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా లేకపోలేదు.